RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 103 | మార్చి 12, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379




# 'పేట'కు దక్కని మంత్రి పదవి

- ఏండ్లుగా సెగ్మెంట్ నుంచి నెగ్గిన వారికి వరించని అమాత్యయోగం
- సామాజికవర్గ సమీకరణాలు.. ఆయా సమయాల్లో ప్రయారిటీనే రీజన్!
- ఉమ్మడి ఏపీలోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన నియోజకవర్గం



**వేద న్యూస్, ఫోకస్ టీమ్ :**

ఉమ్మడి ఏపీలోనే రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు పొందిన 'నర్సంపేట' నియోజకవర్గం.. హైదరాబాద్ స్టేట్‌లో పాకాల సెగ్మెంట్‌గా(1952లో) ఉండేది. 1956లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్‌గా ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఈ సెగ్మెంట్ నుంచి నెగ్గిన వారందరిలో ఒక్కరికి కూడా అమాత్య పదవి దక్కకపోడం గమనార్హం. 70 ఏళ్ల పై చిలుకు చరిత్ర కలిగిన నియోజకవర్గం నుంచి శాసన సభ్యులుగా గెలుపొందిన ఏ ఒక్కరికీ మంత్రి పదవి లభించకపోవడంతో.. తమ నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఈ సారైనా మంత్రి పదవి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

### పోరాటాల సెగ్మెంట్‌గా ఖ్యాతి

"అడవులు.. ఆదివాసీ గూడేలు.. గిరిజన తండాలు.. మైదాన ప్రాంతాలు" వీటన్నింటి కలబోతగా ఉన్న నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్.. ప్రకృతి సోయగాలతో.. శ్రమజీవులైన ప్రజల ఆలవాలం. ఆది నుంచి కమ్యూనిస్టుల పోరాటాల ఖిల్లాగా ఈ ప్రాంతం ఖ్యాతి గడించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమంలోఅగ్రభాగాన నిలిచి..పోరాటంలో కీలక భూమిక పోషించింది. ఈ ప్రాంతంలో సుమారు 700కు పైగా రోజులు నిరాంటంకంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సామాజిక, రాజకీయంగా మార్పులు సంతరించుకున్న నర్సంపేట అభివృద్ధికి శాసనసభ్యులుగా పనిచేసిన వారందరూ తమవంతుగా అభివృద్ధికి పాటుపడ్డారని జనం

మిగతా 4వ పేజీలో..



### డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజాభవన్‌లో
# వినతి పత్రం అందజేత

**వేద న్యూస్, మడికొండ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, మడికొండ, రాంపూర్ గ్రామాల మధ్యన ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యపై మంగళవారం మడికొండ, రాంపూర్, తదితర గ్రామస్తులు కలిసి హైదరాబాద్ ప్రజా భవన్‌కు వెళ్లి ప్రజావాణిలో తెలంగాణ స్టేట్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ ప్రజావాణి ఇన్చార్జ్ డాక్టర్ చిన్నారెడ్డి ని కలిసి డంపింగ్ యార్డ్ ఎత్తివేసే సమస్యపై ఫిర్యాదు వినతి పత్రం అందజేశామన్నారు. ఆ వినతిపత్రంపై, డంపింగ్ సమస్యకు స్పందించి సమస్య తీవ్రతను కూడా బాగా అర్థం చేసుకొని వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి దానిపై వివరణ కోరగా జిల్లా కలెక్టర్, కమిషనర్ దాన్ని తరలించుటకు ఏర్పాటు చేస్తున్నామని, తగు నిర్ణయాలు తీసుకుంటున్నామని చిన్నారెడ్డికి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మడికొండ, రాంపూర్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### లిఫ్ట్ ప్రమాదంలో
# కమాండెంట్ మృతి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ భవనంలో జరిగిన లిఫ్ట్ ప్రమాదంలో 17వ పోలీసు బెటాలియన్ కమాండెంట్ మృతి చెందాడు. లిఫ్ట్ రాకముందే డోర్ తెరచుకోవడంతో కమాండెంట్ గంగారం లోపలికి అడుగుపెట్టాడు. దాంతో మూడో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై పడ్డాడు. తీవ్రంగా గాయపడిన గంగారాంను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. స్నేహితుడు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌ను కలిసి తిరిగి వెళ్తుండగా లిఫ్ట్ ప్రమాదం జరిగి మరణించాడు. కాగా సచివాలయంలో సీఎస్‌వోగా కూడా గంగారాం పని చేశాడు. గంగారాం స్వస్థలం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం. కమాండెంట్ గంగారాం మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు. పోలీసు శాఖకు ఉన్నత సేవలందించిన గంగారాం మృతి బాధాకరమని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# రైతుల పక్షాన ఉద్యమం చేస్తాం..

### చలివాగు పంపు హౌస్ వద్ద ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**వేద న్యూస్, శాయంపేట:**



కచంలో కూడున్న తినలేని పరిస్థితి అన్నట్లు, ధర్మసాగర్ వరకు నీటిని పంపు చేసే చలివాగు ప్రాజెక్ట్ చేరువులో ఉన్న ఇక్కడి రైతులకు సాగు నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను చూసి రైతన్న దిగ్భ్రాంతి చెంది రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్న కనీసం కనికరం చూపించని ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో రైతులు,బిఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి శాయంపేట మండలం,జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ వద్ద ధర్నా చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పంపు హౌస్ సీఈ అశోక్ కుమార్ ప్రాజెక్ట్ వద్ద నుండి ఫోన్ చేసి చలివాగు ప్రాజెక్ట్ లో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు చేపట్టి ఇటు చలివాగు ఆయకట్టు వెంట పండే పంట పొలాలకు సాగు నీరు విడుదల చేసిన తరువాతే పైకి ధర్మసాగర్ కి నీటిని పంపిణీ చేయాలని అన్నారు. అలా కాదని ఇక్కడి రైతులు రైతులు కాదన్నట్టు,వారే రైతులు అన్నట్టు ఇక్కడి పంట పొలాలను ఎండబెట్టి పైకి నీటిని తీసుకెళ్ళాలని చూస్తే,చూస్తూ ఊరుకునేది లేదని పంపు మోటార్లు బంధు పెడతామని వారు హెచ్చరించారు.ప్రస్తుతం పది అడుగుల నీటిమట్టం మాత్రమే ఉంది అన్నారు.నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్ట్ లోకి నీటిని విడుదల బంధు పెట్టడం వల్లే ఈ సమస్య ఏర్పడింది అన్నారు.

మా డిమాండ్ ఒక్కటే ఇక్కడి రైతులకు సాగు, తాగు నీటిని విడుదల చేసిన తరువాత కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకొని తరువాత పైకి నీటిని పంపు చేయాలన్నారు. నీటి మట్టం పెరిగే వరకు మోటార్లు బంధు పెట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అన్నపూర్ణ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అనాలోచిత పరిపాలన అసమర్థత వల్ల, చేతకానితనం వల్ల ఈ రోజు రైతులు ఎంతో ఆందోళనతో తీవ్రమైన నిరాశ నిస్పృహల మధ్య రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతుల పక్షాన,ప్రజల పక్షాన చలివాగు ప్రాజెక్టు వద్ద ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒకవేళ కనుక 15 అడుగుల నీటిమట్టం రాకుండా ఇక్కడి పంట పొలాలు ఎండగోడితే మాత్రం రైతుల పక్షాన ఉద్యమం చేస్తాం అన్నారు. అవసరం అయితే తామే తాళాలు పగలగొట్టి,మోటార్లు బంధు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట, గోరికొత్తపల్లి,రేగొండ,చిట్యాల, మొగుళ్ళపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- లేకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనునిగా మిగిలిపోతాడు
- అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి
- ఎంఎస్పి జాతీయ నేత వేల్పుల సూరన్న కాపు



**వేద న్యూస్, హన్మకొండ :**

అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మీద మాట ఇచ్చి నిలబెట్టుకోలేని సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని ఎమ్మెస్పి జాతీయ నేత వేల్పుల సూరన్న కాపు అన్నారు. ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కాల్పించకే ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న దీక్ష 3 వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా

మిగతా 4వ పేజీలో..



### తేజస్విని నేటి యువతకు
# ఆదర్శప్రాయం

### గ్రూప్ -1 ఫలితాల్లో రెండవ ర్యాంక్ సాధించిన తేజస్విని రెడ్డి

**వేద న్యూస్, శాయంపేట:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన జిన్నా తేజస్విని రెడ్డి 532.5 మార్కులతో రాష్ట్ర రెండవ ర్యాంకర్ గా నిలిచినందున, వారికి పుష్పగుచ్చం అందించి, శాలువాతో మాజీ యం.పి. టీ.సి కొమ్ముల భాస్కర్ సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మా మాందరిపేట గ్రామానికి చెందిన చదువుల తల్లి, సరస్వతీ పుత్రిక జిన్నా తేజస్విని రెడ్డి కృషి, పట్టుదల నేటి యువతకు ఎందరికో ఆదర్శప్రాయమని వారు అన్నారు. వారి తాత జిన్నా రమణారెడ్డి భారత సైనిక దళంలో ఆర్మీగా పనిచేసి అత్యుత్తమ సేవలు అందించారని చిన్నప్పుడు అందరినీ చదువుల్లో, ఆటల్లో అనేక రకాలుగా ప్రోత్సహించే వారని అన్నారు. రమణారెడ్డి వారసురాలిగా తన మనవరాలు ఊరి పేరును, కీర్తిని పెంచారని అన్నారు.

కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా కృషిచేసి పని చేస్తే ఎంతటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చునే ఫలితాన్ని నేడు తేజస్విని రెడ్డి నిజం చేసి చూపించారని అన్నారు. నేటి యువత తేజస్విని రెడ్డి జీవితాన్ని ఆదర్శప్రాయంగా తీసుకొని చదువుల్లో, ఉద్యోగాల్లో, ఉపాధి మార్గాల్లో ఉత్తమ స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

కరీంనగర్ : ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించు కోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడిచారు. స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

తిరుపతి : ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమానికి కొనసాగిస్తుంది. అందులో భాగంగా నేడు తిరుపతి సుందరయ్య నగర్ శాఖ పరిధిలో ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏవి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం దోబీ ఘాట్ వృత్తిదారుల సమస్యలు తెలుసుకుని ఏవి నాగేశ్వరరావు మరియు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఇరువురు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకొని వాటిపై ఆందోళన చేపట్టడం కోసం సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగా నేడు సుందరయ్య నగర్ లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. స్థానిక ప్రజలు కరెంటు చార్జీలు గతంలో కంటే ఇప్పుడు నాలుగు రెట్లు అదనంగా చార్జీలు వస్తుందని ఎక్కువ భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన లబ్ధిదారులకు పెరాలసిస్ వచ్చినటువంటి వ్యక్తులకు సైతం పింఛన్ ఇవ్వని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని లబ్ధిదారులు కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం లేదని అన్నారు. దోబీ ఘాట్ లో గతంలో ఇస్తున్న బీసీ కార్పొరేషన్ నుండి వాషింగ్ మిషన్లు ఐరన్ బాక్స్ లు సబ్సిడీ రుణాలు అందడం లేదని వారి బాధను సీపీఎం బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ధోబి ఘాట్ పక్కనే చెత్త ను నిల్వ చేయడం ద్వారా అక్కడ బట్టలు ఉతకడానికి ఇబ్బందికరంగా ఉందని దంపు చేయకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని దోబీ ఘాట్ ఆనుకొని కరెంటు సబ్ స్టేషన్ ఉండడం వల్ల ఆ తీగలు దోబీ ఘాట్ పై ఉండటం వల్ల ప్రమాదంగా ఉందని ఆ తీగలను ధోబిఘాట్ పట్టు పక్కకు మార్చాలని అక్కడ ఉన్నటువంటి వృత్తిదారులందరూ సమస్యను తెలియజేయడం జరిగింది. ఈనెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు తిరుపతి నగరంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలపై స్థానిక సచివాలయాల్లో అర్జీలు ఇవ్వడం 22 నుంచి 28 వరకు ఈ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ సిపిఎం జిల్లా నేతలు టి సుబ్రహ్మణ్యం ఎస్ జయచంద్ర పి సాయి లక్ష్మి యన్ మాధవ్,రవి నగర నాయకులు ఎం నరేంద్ర పి బుజ్జి ఎం జయంతి పి రమేష్ ఆర్ మల్లికార్జునరావు రామకృష్ణ బాలాజీ ఎండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## స్క్రాప్ వ్యాపారస్తులతో సిద్దిపేట సిసిఎస్ ఏసిపి యాదగిరి భేటీ

సిద్దిపేట : స్క్రాప్ వ్యాపారస్తులతో సిద్దిపేట సిసిఎస్ ఏసిపి యాదగిరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఏసిపి యాదగిరి మాట్లాడుతూ ఎవరైనా దొంగ సొత్తును తీసుకొని వస్తే కొనవద్దని సూచించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ వైర్ తీసుకొని వెళ్లి దొంగలు దొంగతనంగా అమ్ముతున్నారని సమాచారం ఉన్నదని అలాంటి దొంగ సొత్తును కొనవద్దని సూచించారు. మరియు సెంట్రింగ్ డబ్బాలు కూడా జిల్లాలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని కూడా కొనవద్దని తెలిపారు ఇవే కాకుండా మరే ఇతర దొంగ వస్తువులను ఎవరు తెచ్చిన కొనుగోలు చేయవద్దని ఎవరైనా వచ్చి కాపర్ వైర్ సెంట్రింగ్ డబ్బాలు మరే ఇతర వస్తువులు కొనమని బలవంతం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కు కాల్ చేసి తెలుపాలని సూచించారు. సమాచారమిచ్చిన షాపు యజమానుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇతరులకు పనికివచ్చే ఏ వస్తువును కూడా కొనవద్దని సూచించారు. అమ్మడానికి వచ్చిన వారి యొక్క వివరాలు తెలుసుకొనే బాధ్యత షాపు యజమానులపై ఉందని తెలిపారు.

షాపు యజమానులు డబ్బులకు ఆశపడి సెంట్రింగ్ డబ్బాలు, కాపర్ వైర్ అల్యూమినియం వైర్, ఇతర పనికి వచ్చే వస్తువులను కొనుగోలు చేసినచో షాపు యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి వ్యాపారం చేసుకోవాలని తెలిపారు.

## పెద్దపల్లి జిల్లాలో బంగారు నగల వ్యాపారి పరార్

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా మంథనిలో ధనలక్ష్మి జువెలర్స్ షాప్ యజమానులు పరార్ అయ్యారు. కస్టమర్స్ దగ్గర బంగారంతో పాటు నగదు తీసుకొని పత్తా లేకుండా పారిపోవడంతో బాధితులు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర కు చెందిన బంగారు నగల వ్యాపారి తోరత్ సీతారాం ఆయన ఇద్దరు కుమారులు ప్రవీణ్ ప్రశాంత్ లు గత 30 సంవత్సరాలుగా మంథనిలో బంగారు నగల వ్యాపారం చేస్తున్నారు. మంథనితో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన చాలామంది ధనలక్ష్మి జువెలర్స్ షాప్ లో బంగారు నగలను తయారీకి ఆర్డర్స్ ఇచ్చారు. ధనలక్ష్మి జువెలర్స్ షాపు యజమానులు వారికున్న పరిచయాలతో ప్రజలను నమ్మించి అప్పులు కూడా చేశారు. డబ్బులతో పాటు బంగారం, వెండి తీసుకొని వారం రోజుల క్రితం పరారయ్యారు. ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లినట్టు ప్రచారం జరిగింది. వారం రోజులైనా తిరిగి రాకపోవడం, వారి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో బాధితులంతా మోసపోయమని గమనించి ఆందోళనతో మంథని పోలీసులను ఆశ్రయించారు. బాధితుల వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 52 మంది బాధితుల నుండి 700 గ్రాముల బంగారంతో పాటు ఒక కేజీ వెండి, 52 లక్షల రూపాయలు నగదుతో పారిపోయినట్లు బాధితులు తెలిపారు.

## నెలరోజుల పాటు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నల్గొండ : ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశనీలో జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గోన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. . ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలో తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రధానంగా చర్చించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని వచ్చే నెలరోజుల పాటు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వరి పంట పొలాలు చివరి దశకు చేరుకోవడంతో, చివరి భూముల వరకు నిరందేలా చూడాలని అధికారులు సూచించారు. అలాగే వచ్చే వేసవి దృష్ట్యా.. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో గ్రామాలు పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, మీద ప్రధానంగా దృష్టి పెట్టాలని.. ఆ తర్వాత దాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి మరోసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

# అడుగడుగునా ఉల్లంఘనలు..

### - టన్నెల్ ప్రమాదంలో అంతులేని ప్రశ్నలు



మహబూబ్ నగర్ : ఎస్సెల్బీసీ టన్నెల్ ప్రమాదానికి సంబంధించి కారణాలు ఇంకా తెలియలేదు. సంస్థ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందా అన్న కోణంలో పలువురు నిపుణులు, ప్రతిపక్ష నాయకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం కానీ, 'ఎస్ఎల్బీసీ'ని నిర్మిస్తున్న కంపెనీ కానీ స్పష్టమైన సమాధానం చెప్పలేదు. ఏదైనా ప్రాజెక్టులో సొరంగం నిర్మించేటప్పుడు ఆ ప్రదేశం ఎంత గట్టిగా ఉంది, నిర్మాణ సమయంలో పైనుంచి కూలిపోయే ప్రమాదం ఉందా అని రకరకాల పద్ధతుల్లో పరీక్షలు చేస్తారు. అయితే ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణం జరుగుతున్నప్రాంతం టైగర్ రిజర్వు కాబట్టి, సంప్రదాయ పద్ధతుల్లో మట్టి పరీక్షలు సాధ్యం కాదని నిపుణులు అన్నారు. అయితే వేరే పద్ధతుల్లో ఆ పరీక్షలు నిర్వహించే వెసులుబాటు ఉందని పేరు చెప్పడానికి ఇష్టపడని నిపుణుడు ఒకరు తెలిపారు. ఇక్కడ పనులు ఆగిపోయి, తిరిగి ప్రారంభించేప్పుడు ఆ పరీక్షలు నిర్వహించలేదని.. హడావుడిగా పనులు ప్రారంభించారని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు ఆరోపించారు. దాదాపు అదే అభిప్రాయం తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం నాయకులు శ్యాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు. "షీర్ జోన్ విషయంలో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పరీక్ష చేయించి, వారి సలహా ప్రకారం నడచుకున్నామని కంపెనీ అంటోంది. కానీ ఆ నిపుణులు చెప్పినట్టు చేశారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. అసలు ఆ నిపుణులు రాతపూర్వకంగా ఇచ్చారా లేదా? ఇచ్చింది వీరు పాటించారా లేదా? అసలు వారు చెప్పిన సమస్య ఏంటి? అన్నది తెలియాలి" అన్నారు శ్యాంప్రసాద్ రెడ్డి. గనుల తవ్వకాలు, సొరంగాల నిర్మాణంలో పనులు జరిగేప్పుడు బయటి వారు ఇచ్చే నివేదికలు, బయటి నిపుణుల సలహాలే కాకుండా, సొంతంగా కూడా కొందరు భూగర్భ శాస్త్రవేత్తలను నియమించుకుంటారు. అలాగే సేఫ్టీ సిబ్బంది ఉంటారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు రెండోసారి ప్రారంభించినప్పుడు ఈ సేఫ్టీ సిబ్బంది లేరని కార్మికులు కొందరు బీబీసీ వద్ద ఆరోపించారు. టన్నెల్లో నీరు లీక్ అవడం కొత్త కాదు. ఐదేళ్ల నుంచి ఈ సమస్య ఉంది. ఆ నీటిని తోడుతున్నారు. ఎక్కడైతే లీకేజీ ఎక్కువ ఉందో అక్కడ పకడ్బందీగా నీరు లీకేజీ ఆపేలా చేసిన ఏర్పాటు నిలవలేదు. అక్కడ పెట్టిన కాంక్రీట్ గ్రౌటింగ్, పేర్చిన కాంక్రీట్ రిమ్ముల ఫ్రేమింగ్ ఊడి కిందపడిపోయాయి. సమస్య ఫలానా చోట ఉందని తెలిసీ దాన్ని సమగ్రంగా అరికట్టడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది' అని ఆరోపించారు. అయితే సహాయ చర్యలకు అది అడ్డంకిగా ఉంది. దీంతో ఆ యంత్రాన్ని కట్ చేసి తొలగించాలన్న సహాయక బృందాల ప్రతిపాదనకు కంపెనీ తొలుత అంగీకరించలేదని సహాయక బృందాల సభ్యులు ఒకరు బీబీసీకి చెప్పారు. దాని వల్ల సహాయక చర్యలు ఆలస్యమయ్యాయన్నది వారి ఆరోపణ. ఘటన జరిగిన నాలుగు రోజుల తరువాతే మెషీన్ కట్ చేయడానికి సంస్థ అంగీకరించిందని రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొన్న ఒకరు తెలిపారు. అయితే ఈ ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరస్కరించారు. అక్కడి కార్మికులతో మాట్లాడినప్పుడు తమకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వారు చెప్పారు. ఒకరిద్దరు కాకుండా, దాదాపు భిన్న విభాగాలకు చెందిన అయిదుగురు కార్మికులు ఈ విషయాన్ని ధ్రువీకరించారవీరంతా ఉత్తర భారతం నుంచి వచ్చి 15 నుంచి 20 వేల రూపాయల జీతాలకు పనిచేస్తున్న వారే. కాస్త పైస్థాయిలో ఉన్న కొందరికి మాత్రం జీతం సమయానికి అందినట్టు తెలుస్తోంది. "మూడు నెలల నుంచి జీతం రాలేదు. ఇంటికి డబ్బు పంపలేదు. ఈ ప్రమాదం జరిగిన తరువాత భయపడి కొందరు వెళ్ళిపోయారు. అయితే ఈ కంపెనీ వారు జీతం ఆలస్యం చేసినా, ఎగ్గొట్టకుండా ఇస్తారనే నమ్మకం అయితే ఉంది" అని బీబీసీతో చెప్పారు ఒడిశాకు చెందిన ఒక కార్మికుడు. ఝార్ఖండ్ కార్మికులు చాలా మంది సైట్ నుంచి వెళ్లిపోయారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచి నిధుల కొరత లేకుండా చూసినా, జీతాలు ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేదు. ఇది కాకుండా, ప్రమాదం ముందు రోజు రాత్రి షిఫ్ట్ కార్మికులు నీరు లీక్ అవుతుందని చెప్పినట్టుగా బీబీసీ వద్ద సమాచారం ఉంది. కానీ కంపెనీ యాజమాన్యం తమ మాటను లెక్క చేయకుండా ఉదయం షిఫ్ట్ వారిని పంపినట్టు కార్మికులు ఆరోపించారు. ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది"ఈ మొత్తం ఘటనపై స్వతంత్ర థర్డ్ పార్టీ టెక్నికల్ ఆడిటింగ్ జరగాలి. అది కూ?డా అంతర్జాతీయ నిపుణులతో జరగాలి. ప్రమాదానికి కారణాలు తెలియాలి" అని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

# లగచర్ల ఘటనపై కిం కర్తవ్యం

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. మొదట్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి ఆమోదం లభించింది. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా పడగొట్టడంతో ప్రజల నుంచి సానుకూలత వ్యక్తం అయింది. కానీ అదే హైడ్రా ఇతర నిర్మాణాల మీద పడినప్పుడు.. ఆక్రమణలను తొలగించినప్పుడు మాత్రం ప్రజలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. అందువల్లే హైకోర్టు హైడ్రా అధిపతి రంగనాథ్ ను ప్రశ్నించింది. ఇలాంటి చర్యలు ఇంకోసారి తీసుకుంటే బాగుండదని మండిపడింది. అమీన్పూర్ చెరువు, ఇతర ఆక్రమణల విషయంలో హైడ్రా వ్యవహరించిన తీరు హైకోర్టు ఆక్షేపణలకు కారణమైంది. ఇది ఒక రకంగా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఏర్పాటు చేయబోయే ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా కొంతమంది ఉద్యమాలు చేశారు. అయితే ఇందులో చాలామంది భారత రాష్ట్ర సమితికి చెందినవారు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వారే కలెక్టర్ పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నది. అయితే అక్కడ పారిశ్రామిక కారిడార్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అనేక పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి.. ఇక ఆయా ప్రాంతాలలో భూసేకరణ జరుగుతున్నప్పుడు ప్రజలు ఆందోళనలు చేశారు. ఆ సమయంలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. హైకోర్టు లగచర్ల ప్రాంతంలో, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలింది. ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే కంపెనీలకు భూములు ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం రైతులను కోరింది. వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని.. కంపెనీలలో ఉద్యోగాలు కూడా కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. అయినప్పటికీ కొంతమంది దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో.. హైకోర్టు ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది.

## గుడులకు హైడ్రా నోటీసులు : ఎంపి ఈటల మండిపాటు

కుత్బుల్లాపూర్: జగద్గిరిగుట్ట డివిజన్ లోని గుట్ట పై గల 17దేవాలయాలకు మరియు కుల సంఘాలకు రెండు రోజుల క్రితం కాళీ చేయాలంటూ హైడ్రా నోటీసులు జారీ చేసింది. పలు కుల సంఘాల విజ్ఞప్తి మేరకు శనివారం గుట్ట పై ఉన్న దేవాలయాలను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రానికి గుండె కాయ జగద్గిరిగుట్ట అని,అన్ని జిల్లాలకు సంబంధించిన పేద ప్రజలు గుట్ట లో నివసిస్తారని అన్నారు. వారి మనోభావాలు, విశ్వాసాలకు ప్రతీక దేవాలయాలు. అలాంటి దేవాలయాలను సంరక్షిచ్చకుండా కూల్చే ప్రయత్నం చేస్తే,తీవ్ర పరిణామాలు ఎదుర్కుంటారని హెచ్చరించారు ఈటెల. ప్రభుత్వ భూముల్ని కాపాడటానికి హైడ్రా కృషి చేయాలని ,కానీ ప్రజల జోలికి వచ్చి వారి నమ్మకం మీద దౌర్జన్యం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.

## అంతర్జాతీయ ఏడ్యుకేషన్ ఫెయిర్ కు అపూర్వ స్పందన

హైదరాబాద్ : ఓరియంట్ స్పెక్ట్రా అధ్వర్యంలో అంతర్జతీయ ఏడ్యుకేషన్ ఫెయిర్ కు అపూర్వ స్పందన లభించింది. బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ హోటల్ లో ఒక రోజు ఎడ్యుకేషన్ ఫెయిర్ ఘనంగ ఎర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలి అనే విద్యార్థులకు ఇ వేదిక చక్కని అవకాశం అని అన్నారు. వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు అందిస్తున్న కోర్సులు, ఫీజులు, హాస్టల్ సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# కొంప ముంచిన చెల్లని ఓట్లు



కరీంనగర్ : ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంరంభం ముగిసింది. కాని గెలుపోటములపై మాత్రం అన్ని పార్టీ శిబిరాల్లో సుదీర్ఘ సమీక్షలు ప్రారంభమయ్యాయి. టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, ఖమ్మం స్థానాలను గెల్చుకున్నబీజేపీ, కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో మాత్రమే చావు తప్పి కన్ను లొట్టపోయిందని విమర్శ పార్టీ అధినాయకత్వాన్నిఆలోచనలో పడవేసింది. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే కాదు, కనీసం రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లతోనైనా నిర్ధేషించిన 1,11,672 ఓట్లు (50% + 1) మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేక, మెజార్టీ ఓటుతో ఎలాగోలా బీజేపీ అభ్యర్థి గెలిచారని అనిపించుకున్నారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఐతే ఎన్నికలు పూర్తైనా తరువాత గెలిచిన పార్టీ ఎలా గెలిచామో, ఓడినా పార్టీ ఎలా పరాజయం పాలయ్యామనే విషయాలపై అంతర్గత పార్టీ శ్రేణులతో విశ్లేషించుకోవడం సర్వసాధారణమేకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల్లో పార్టీ ఎందుకు ఓడిపోయిందో లోతుగా అధ్యయనం చేసే పనిని ప్రారంభించింది. పార్టీ అభ్యర్థి ఓటమికి గల కారణాలను, ప్రధాన పాత్ర పోషించిన అంశాలు ఏమిటి.? అనే వాటిపై అంతర్గత సర్వేకు పూనుకుందిఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ ఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వనందున పార్టీ ఈ గెలుపోటములపై పార్టీ నాయకుల నుంచి శ్రేణులు సైతం పట్టించుకోలేదు. కానీ గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల అభ్యర్థిత్వంలో పార్టీ సమర్థవంతమైన అభ్యర్థిని ఎంచుకున్నప్పటికీ, ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ స్థానాన్ని కోల్పోయింది. కాబట్టి పార్టీ దీనిని తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ ఈ ఫలితానికి కారణాలపై వివిధ కోణాలలో విశ్లేషించాలని నిర్ణయించుకుంది. కాబట్టి పార్టీ సుప్రీం నాయకులు, పార్టీ అభ్యర్థితో పాటు ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులతో పాటు కేడర్ను అందుకు గల కారణాలను అడుగుతోంది. తదుపరి ఎన్నికలలో పార్టీ ఇమేజ్పై ఈ ఎన్నిక ప్రభావం చూపుతుందని పార్టీ గట్టిగా భావిస్తోంది. అందుకే చర్యలకు పూనుకుంది. పోలైన మొత్తం ఓట్లలో 28,686 ఓట్లు చెల్లకుండా పోవడం ఫలితాలను తారుమారు చేశాయి. కాంగ్రెస్ అభ్యర్థికి వేసిన మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎక్కువ భాగం చెల్లకుండా పోయాయి. నాయకులు మరియు క్యాడర్ ఓటర్లను సరైన రీతిలో ఓటు వేసేలా ఎందుకు అవగాహన కల్పించలేకపోయారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో ఎక్కువ మంది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేరనడానికి ఇది అతి ముఖ్యమైన సంకేతం. కానీ వారు తమ ఓటు సరైన విధంగా ఉపయోగించుకోలేక పోయారు. ఇది కేవలం ఎన్నికల నిర్వాహణ అధికారుల తప్పు మాత్రమే కాదు, పార్టీ క్యాడర్ కూడా అందుకు బాధ్యులేనని అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలకు వెళ్లే ముందు పార్టీ క్యాడర్ ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించే విషయంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అయితే గ్రాడ్యుయేట్లు కనీసం ఈ ఎన్నికల్లో ఓటు సరైన విధంగా ఎలా వేయాలో తెలుసుకోలేక పోవడంతో కూడా కారణంగా భావిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఇది ఫలితాలపై పెద్ద ఎత్తున ప్రభావం చూపింది. పార్టీ కార్యకర్తలలో చాలా మంది విజయం కోసం అవిశ్రాంతంగా పోరాడారు. కొన్నిచోట్ల నాయకుల నుంచి వారికి సపోర్టు లభించకపోయినా పార్టీ అభ్యర్థి గెలవాలని ప్రయత్నం మాత్రం ఆవలేదు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గం ఈ విషయంలో ఏం తప్పిదం జరిగిందో విశ్లేషించాలని పార్టీ నిర్ణయించుకుంది. దీంతో కొంతమంది పార్టీ నాయకుల్లో గుబులు పట్టుకుంది. పార్టీ అధికార ప్రతినిధిగా చెప్పుకుని సోషల్ మీడియాలో అధిష్టానానికి వ్యతికంగా వ్యాఖ్యలు చేసిన వారిపై పార్టీ అంతర్గత క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. ఈ తరుణంలో బీఆర్ఎస్ భవిష్యత్తు ఏమిటి. ప్రధాన నాయకులు పార్టీ మారాలని ఆలోచిస్తున్నారా..? వారు పార్టీ మారాలని నిర్ణయించుకుంటే వారి ప్రధాన ఎంపిక ఏమిటి..? కొందరు కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో చేరాలని అనుకోవచ్చు. కొందరు తమ భవిష్యత్ రాజకీయ జీవితం కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గురించి ఆలోచించవచ్చు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కూడా చాలా మంది నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం ఈ రెండు పార్టీలలో చేరారు. కొంతమంది నాయకులు పార్టీ మారడానికి సమయం కోసం వేచి ఉన్నారు. ఈ సమయంలో నిర్ణయం తీసుకోవడంలో పార్టీ సందిగ్ధంలో ఉంది. అదే సమయంలో పార్టీని ఎంచుకోబోయే నాయకులు కూడా అదే స్థితిలో ఉన్నారు. ఈ సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై అధిష్టానం ఆలోచనలో పడింది.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షల్లో డబ్బు బంగారం స్వాహా చేసిన నిందితుడి అరెస్టు

హన్మకొండ : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ అలాగే నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బుతో పాటు బంగారు ఆభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు సుమారు ఐదు లక్షల పదివేల రూపాయల విలువ గల గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 2లక్షల 68 వేల రూపాయల నగదుతో పాటు మూడు సెల్ఫోన్లను, ఐడిఎఫ్సి డెబిట్ కార్డు ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లా, వీరపునాయునిపల్లి మండలం, ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానంద రెడ్డి ఆలియాస్ కిషోర్ రెడ్డి, కొద్ది కాలం ప్రైవెయిట్ టీచర్గా పనిచేస్తూ వచ్చిన జీతం డబ్బు తన జల్సాలకు ఖర్చు కావడంతో తన తోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకొని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేసిన సంఘటనలో నిందితుడుపై ఆంధ్రప్రదేశ్లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జైలు జీవితం గడిపిన అనంతరం నిందితుడు తన మకాంను హన్మకొండకు మార్చుకున్నాడు. ఇక్కడ నిందితుడు కొత్త పేరుతో ఓ ప్రైవెయిట్ స్కూల్లో టీచర్గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం నిందితుడు అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయు రాలిని పరిచయం చేసుకొన్నాడు.

తనకు వరంగల్ ఎన్.ఐ.టి లో పరిచయస్తులు వున్నారని ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయు రాలిని నమ్మించి ఆమెవద్ద ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఆమె కొడుకు ఎన్.ఐ.టిలో సీటు ఇప్పిస్తానని 60గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకుని అక్కడి మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుండి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. నిందితుడు మోసంతో దోచుకున్న సోమ్ముతో జల్సాలు చేయడంతో పాటు, ఇంటి గృహోపరకరణాలు, బంగారు ఆభరణాలు చేయించుకున్నాడు.

## ప్రభుత్వ బోర్డులను విరిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - వామపక్ష పార్టీలు, రైతు సంఘం నాయకులు డిమాండ్

తిరుపతి : తిరుపతి రూరల్ మండలం ఓటేరు చెరువు ను మూడు రోజుల క్రితం భూ కబ్జాదారులు జెసిబి లు టిప్పర్ల పెట్టి మట్టి తో పూడ్చి వేసిన వారిపై చర్యలు తీసుకోలేదని వామపక్ష పార్టీ నాయకులు ,రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వామపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఓటేరు చెరువులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి లు పి మురళి ,వంధవాసి నాగరాజు, రైతు సంఘం నాయకులు గోపాల్ రెడ్డి, ఆర్ పి ఐ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ భూకబ్జాదారులు ఓటేరు చెరువును పూడ్చి వేయడంతో వామపక్ష పార్టీ నాయకులు ఆందోళన చేయగా రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డులు నాటిన బోర్డులను కూడా విరిచేసి అర్ధరాత్రిలో మరల మట్టి తోలడానికి ప్రయత్నం చేశారని ఆగ్రహించారు. భూ కబ్జాదారుల పట్ల రెవెన్యూ అధికారులు ,కలెక్టర్ గారు ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని దీని వెనక ఎవరు ప్రయోజనం ఉన్నదని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు ప్రత్యక్షంగా ప్రెస్ మీట్ పెట్టి మా భూములలో మేము మట్టి తోలామని చెప్పిన వారిపై ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు చేయలేదని అన్నారు. ప్రత్యక్షంగా అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఓటేరు చెరువును కాపాడాలని కోరిన రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు విచ్చలవిడిగా భూకబ్జాదారులు రాత్రి సమయంలో మట్టి తోలి పూడుస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోను, ప్రభుత్వం ఏర్పాట్లు చేసిన బోర్డులు విరిసిన కూడా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని వాపోయారు. ఓటేరు చెరువును కలెక్టర్ గారు పరిరక్షించకపోతే ప్రజలందరినీ చైతన్యవంతం

# బీజేపికి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు

## - ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న కమలం

నిజామాబాద్ : తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అ?ధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటి రాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి చరిత్ర సృష్టించిన కమలం పార్టీ, తాజాగా 2 ఎమ్మెల్సీలను ఖాతాలో వేసుకోవటం కీలక పరిణామంగా మారింది. అంతేకాదు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది. ఇక ఈ విజయంతో ఆ పార్టీ జాతీయ నాయకత్వానికి? తెలంగాణపై మరింత ఆశలు పెంచుకునేలా చేసింది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా తమ పాలన ఉందంటూ మంత్రులు, నేతలు చెబుతూ వస్తున్నారు. కట్ చేస్తే తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి షాకే తగిలింది. టీచర్ స్థానాలను పక్కనపెడితే గ్రాడ్యుయేట్ స్థానాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భావించింది. కానీ ఫలితం మాత్రం మరోలా వచ్చింది. పలువురు మంత్రులే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించినప్పటికీ? సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలతో ఓ రకంగా హస్తం పార్టీకి గట్టి షాకే తగిలినట్లు అయింది.అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవటం కాంగ్రెస్ పార్టీకి కాస్త ఇబ్బందికరమైన పరిణామమనే చెప్పొచ్చు. వచ్చిన ఏడాదిలోపే 50 వేల ఉ ద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నప్పటికీ పట్టభద్రులు తీర్పు మరోలా వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని ప్రచారం చేసినప్పటికీ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. దీని బట్టి చూస్తే క్షేత్రస్థాయిలో వారు అనుకున్నంత సానుకూలత కనిపించటం లేదన్న విషయం స్పష్టమవుతోంది. మూడో స్థానంలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థికి భారీగా ఓట్లు వచ్చాయి. ఇందులో మెజార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లేనన్న అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది.ఈ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన ప్రసన్న కుమార్(బీఎస్పీ) రెండో ప్లేస్ లో ఉంటే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కతో ఫలితం మరోలా ఉండేది. ఇది గనుక జరిగితే. అధికార పార్టీ మరింత ఉక్కిరిబిక్కిరి అయ్యేది. కీలకమైన స్థానిక సంస్థల సమయంలో తాజా ఫలితాలు మింగుడు పడని పరిస్థితికి తీసుకువచ్చాయి. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ రోజుల్లోనే ప్రతికూల ఫలితాలు



రావటాన్ని ఆ పార్టీ అధినాయకత్వం గమనించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. పైపై ప్రచారాలు కాకుండా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనించాలని అందుకు అనుగుణంగా అడుగులు వేస్తేనే అనుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉ ంటుందని అంటున్నారు.ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేయలేదు. అయితే కాంగ్రెస్ కు కాకుండా పరోక్షంగా ఇతర అభ్యర్థులకు సహకరించిందన్న చర్చ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పిదం చేసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు క్యాష్ చేసుకుంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చే అవకాశం దక్కేదన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి ఉత్తర తెలంగాణ- బీఆర్ఎస్ కు ఆయువు పట్టు లాంటింది. కానీ గత కొంతకాలంగా ఇక్కడ పట్టు వీడుతోంది. కరీంనగర్ వంటి పార్లమెంట్ స్థానాన్ని వరుసగా రెండుసార్లు కోల్పోవాల్సిన పరిస్థితి కూడా వచ్చింది.ఇక ఇప్పటికే ఉత్తర తెలంగాణ పరిధిలో ఆరు ఎంపీలు, 7 ఎమ్మెల్యేలను గెలిచిన బీజేపీ తాజాగా రెండు ఎమ్మెల్సీలను కైవసం చేసుకుంది. తద్వారా తెలంగాణలో రోజురోజుకూ బలపడుతున్నామనే విషయాన్ని మరోసారి రుజువు చేసుకున్నట్లు అయింది. త్వరలోనే కొత్త అధ్యక్షుడిని నియమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిగా ఫోకస్ పెట్టే అవకాశం కనిపిస్తోంది?!రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే? పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్ కు 8 ఎంపీ సీట్లు మాత్రమే రాగా గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ 8 గెలుచుకుంది. ఇక బీఆర్ఎస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే అంతా బాగుందన్న భావనలో ఉన్న అధికార పార్టీకి ఎమ్మెల్సీ ఫలితాలు షాక్ నిస్తే, బీజేపీకి మాత్రం మరింత స్పేస్ దొరికినట్లు అయింది. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్. రెండు జాతీయ పార్టీలను కార్నర్ చేసే ప్రయత్నం చేసే పనిలోనే ఉంది?! స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని వచ్చేది తమ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేస్తోంది!

# స్పేస్ ఎక్స్‌కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్..

## ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్

న్యూఢిల్లీ : ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవా లన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమి దో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్‌లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉ పగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్‌షిప్?7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్‌షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్ఎన్?15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్‌గా పేరొందిన స్టార్‌షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్?ఎ రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్‌ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు.విఫలమైనప్పటికీ, స్పేస్ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది.తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

# రాజ్ భవన్ కు సాయిరెడ్డి...

హైదరాబాద్ : మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయంగా యాక్టివ్ కానున్నారా? అంటే అవుననే అంటున్నారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చూసుకుంటానని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో కర్ణాటకలో తన వ్యవసాయ క్షేత్రంలో ఫొటోలను కూడా పోస్టు చేశారు. అసలు వైసీపీలో నెంబరు టూ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం కారణమే మిస్టరీగా మారింది. 2014లో ఓటమి పాలయిన తర్వాత దగ్గర నుంచి 2024 పార్టీ ఓటమి పాలయ్యేంత వరకూ జగన్ ను అంటిపెట్టుకుని, పార్టీలో ఆధిపత్యం ప్రదర్శించిన సాయిరెడ్డి ఉన్నట్లుండి తీసుకున్న నిర్ణయం అప్పట్లో చర్చగా మారింది.. బీజేపీలో చేరతారని ప్రచారం పెద్దయెత్తున జరిగినప్పటికీ ఆయన దానిని ఖండించారు. తాను రాజకీయాల జోలికి రానని కూడా తేల్చి చెప్పారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా చేసింది గవర్నర్ పదవి కోసమేనంటూ అప్పుడే పెద్దయెత్తున క్యాంపెయిన్ జరిగింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా వత్తిడుల కారణంగానే సాయిరెడ్డి రాజీనామా చేసి ఉంటారని, ఒత్తిడులకు, ప్రలోభాలకు తలొగ్గకుండా ఉండాలని, అప్పుడే రాజకీయాలు చేయాలని కూడా జగన్ అన్నారు. తర్వాత విజయసాయిరెడ్డి వైఎస్ షర్మిల ను కూడా కలవడం చర్చనీయాంశమైంది. వైఎస్ షర్మిలపై తాను చేసిన విమర్శలకు వివరణ ఇచ్చుకునేందుకే ఆయన వెళ్లారని చెప్పినా, తర్వాత సాయిరెడ్డి అన్న వ్యాఖ్యలను షర్మిల రివీల్ చేయడంతో ఆయన ఇక వైసీపీ వైపు చూడరని కూడా అర్థమయింది. కొన్ని రోజులుగా సైలెంట్ గా ఉన్న విజయసాయిరెడ్డి ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన ఉప రాష్ట్రపతి జగదీప్ థన్ ఖడ్ ను ఎయిర్ పోర్టులో ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ సభ్యుడిగా ఉండి రిజైన్ చేసిన సాయిరెడ్డి జగదీప్ థన్ ఖడ్ వద్దకు వచ్చారని భావించినా, సాధారణ కలయిక మాత్రం అనుకోలేమంటున్నారు. భవిష్యత్ లో తనకు గవర్నర్ పదవి వస్తుందని భావించే విజయసాయిరెడ్డి ఉప రాష్ట్రపతిని కలిశారని కూడా అంటున్నారు.

ఆయన బీజేపీలో చేరి గవర్నర్ పదవి పొందడం ఖాయమని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ముందుగా జూన్ నెలలో బీజేపీలో చేరడంతో పాటు వెంటనే గవర్నర్ పదవి ఇస్తామన్న ఒప్పందంతోనే ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారంటున్నారు బీజేపీ నేతలతో గత పదేళ్లుగా ఉన్న పరిచయాలు మాత్రమే విజయసాయిరెడ్డి ఈనిర్ణయం తీసుకోవడానికి కారణమని తెలుస్తోంది. జగన్ ను బలహీనం చేయడమే కాకుండా రాజ్యసభలో తమ బలం పెంచుకునే ప్రయత్నంలో భాగంగానే సాయిరెడ్డి రాజీనామా చేశారని, ఆయన గవర్నర్ గా ఏ రాష్ట్రానికి వెళతారన్నది మాత్రమే ఇప్పుడు చర్చ జరుగుతుందని, దాదాపు రాజ్ భవన్ కు వెళ్లడం ఖాయమైపోయిందన్న ప్రచారం హస్తినలో జోరుగా సాగుతుంది. సాయిరెడ్డి మాత్రం తాను మామూలుగానే కలిశానని, కొన్నేళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న పరిచయం కారణంగానే ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు వచ్చానని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అధికారుల వైఖరితోనే వివాదాలు

## - రామగుండంలో మాజీ కార్పొరేటర్లతో తలనొప్పి

## - అభివృద్ధి పనుల్లో తలదూరుస్తున్న వైనం - తలలు పట్టుకుంటున్న కార్పొరేషన్ యంత్రాంగం

కోల్‌సిటీ : రామగుండం కార్పొరేషన్‌లో అధికారుల వైఖరితో పలు డివిజన్లలో నాయకుల మధ్య వివాదాలు నెలకొంటున్నాయి. మున్సిపల్ పాలకవర్గాలకు పదవీకాలం పూర్తయిన తరువాత ప్రత్యేకాధికారుల పాలనలో పాలకవర్గ బాధ్యతలంతా అధికార యంత్రాంగమే చూసుకోవాలి. కానీ రామగుండం నగరపాలక సంస్థలోని కొన్ని విభాగాలు ఇప్పటికీ మాజీ కార్పొరేటర్ల మాటలకే ప్రాధాన్యతనిస్తుండడంతో వివాదాలు చోటు చేసుకుం టున్నాయి. పాలకవర్గం పదవీకాలం పూర్తయి నెల రోజులు దాటినా కొందరు తామే కార్పొరేటర్లమనే భావ నలోనే ఏన్నారు. పదవీకాలం పూర్తయినా అధికారం చెలాయిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 50డివిజన్లు ఉన్నాయి. పాలకవర్గం పదవీకాలం జనవరి 26తో ముగిసింది. ప్రస్తుతం కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్లలో టీయూఎఫ్ఐడీసీ, ఎస్‌డీఎఫ్, సింగరేణి సీఎస్ఆర్, 15వ ఆర్థిక సంఘం తదితర నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మేజర్ నాలాల ఆధునీకీకరణ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణం తదితర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది ఎన్నికలు ఇతర కారణాలతో అభివృద్ధి పనులు జరుగలేదు. కార్పొరేటర్ల పదవీకాలం పూర్తయిన తరువాత ప్రత్యేక అధికారుల పాలనలో పనులు జరుగుతున్నాయి. దీంతో డివిజన్లలో తాము పెట్టిన పనులే జరుగుతున్నాయంటూ అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి హల్‌చల్ చేస్తున్నారు. దగ్గరుండి పనులు చేయిస్తున్నట్టు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుండడంతో వివాదాలు మొదలవుతున్నాయి. తాజా మాజీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఆశావాహుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. కొన్ని డివిజన్లలో అయితే పనులు జరుగుతున్న ప్రాంతంలోనే గొడవకు దిగుతున్నారు. ఇటీవల గోదావరిఖని ఫైవింక్లయిన్‌లోని ఒక డివిజన్‌లో ఓపెన్ డ్రైన్ పనుల వద్ద తాజా మాజీ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్‌కు మధ్య జనం మధ్యనే గొడవ జరిగింది. ఒకరిపై ఒకరు దూషించుకున్నారు. ఇలాంటి వివాదాలు ఇప్పుడు మెజార్టీ డివిజన్లలో చోటు చేసుకుంటున్నాయి. పని జరిగే చోట అధికారులతో వివా దాలు పడుతున్న సందర్భాలు చోటు చేసుకుంటు న్నాయి. తాజా మాజీ కార్పొరేటర్లకు కొందరు అధికా రులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఇతర నాయకులు వివాదాలు సృష్టిస్తున్నారు

**అధికార పార్టీలో నేతల మధ్య వివాదాలు**

రామగుండం నగరపాలక వర్గానికి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్నీ డివిజన్లలో అధికార పార్టీలో ఆశావాహులు ఎక్కువగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన కార్పొరేటర్లతో పాటు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు ఆయా డివిజన్లలో ప్రాతినిధ్యం ఆశిస్తున్నారు. డివిజన్లలో అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేకు అనునాయులుగా ఉన్న నాయ కులు ఈసారి తామే బరిలో ఉంటామంటూ ప్రచారం చేసుకుంటుండడంతో వివాదాలు మొదలవుతున్నాయి. డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటనల సందర్భంగా కూడా ఆశావాహుల మధ్య వివాదాలు చోటు చేసుకుంటు న్నాయి. తమకు అనుకూలమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు మొదలు పెట్టాలంటూ ఎవరికి వారుగా యంత్రాంగంపై ఒత్తిడి తెస్తున్నారు. ఇటీవల అభివృద్ధి చెందిన ప్రాంతాలుగా ఉన్న రెండు డివిజన్లలో అభివృద్ధి పనుల విషయంలో వివాదాలు చోటు చేసుకున్నాయి. నాయకులు ఎవరికి వారుగా ఇంజనీరింగ్ అధికారులపై ఒత్తిళు తెచ్చారు. ముఖ్యంగా అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి పనుల్లో జోక్యం చేసుకోవడం, అధికారులు, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెస్తున్న సందర్భాలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి.

# ఏండ్ల కల నెరవేరిన వేర్చిన ఎమ్మెల్సీ దండే విఠల్

- రెండు సంఘ భవనాలకు రూ.25 లక్షల చొప్పున మంజూరు
- శాసనమండలి సభ్యుడికి ఆరె కులస్తుల కృతజ్ఞతలు

**వేద న్యూస్, ఆసిఫాబాద్:**

పోరాట యోధుడు, హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆరాధ్య దైవంగా భావించే ఆరె కులస్తులకు తెలంగాణ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ , సిర్పూర్ టీ నియోజక వర్గాల్లో ఎన్నో ఏండ్ల చరిత్ర ఉంది. ఆరె సంక్షేమ సంఘం పేరిట సంఘాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని మండల, గ్రామాల్లో శివాజీ మహారాజ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తూ.. ఫిబ్రవరి 19 న ఆ మహనీయుని జయంతి వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.

కాగా, కొన్ని మండలాల్లో ఆరె కుల సంఘ భవనాలు ,స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని గమనించిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం, సిర్పూర్ టీ మండలకేంద్రాల్లో భవన నిర్మాణానికి రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. సిర్పూర్ టీ మండల



కేంద్రము లో స్థల వివాదం ఉండగా, దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్సీ దాన్ని పరిష్కరించి.. ఈ నెల 9 న భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. దాదాపు 30 ఏండ్ల సిర్పూర్ టీ మండల ఆరె కులస్థుల కలను నెరవేర్చారు ఎమ్మెల్సీ దండే విఠల్. ఆరె కులస్తులను రాజకీయంగా వాడుకొనే ఈ రోజుల్లో తన వెంట తిప్పుకోకుండా కేవలము ఫోన్ లో చెప్పగానే, సమస్యను పరిష్కరించి దానికి రూ. 25 లక్షలు కేటాయించడం ఎమ్మెల్సీ గొప్పతనాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి ఆరె కులస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట ఉంటామని పేర్కొన్నారు. సిర్పూర్ టీ లో నిధులు కేటాయించడం లో ఎమ్మెల్సీ దండే విఠల్ తో సన్నిహితంగా మెలిగిన ఎల్ములే కిషోర్, కిర్మరే తరుణ్, చనకపురే శంకర్ ల పాత్ర కీలకమని ఆరె కులస్తులు పలువురు పేర్కొన్నారు.

# స్థలాలు అమ్మకాలే దిక్కా..

హైదరాబాద్ : తెలంగాణలో బీఆర్ఎస్ సుమారు పదేళ్లు అధికారంలో ఉంది. అప్పులు, సప్పులు చేసి ప్రజలకు కనిపించేలా అభివృద్ధి చేసింది. అయితే ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం వహించడం, ఆ పార్టీ నేతల అరాచకాలు పెరిగిపోవడంతో 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరు గ్యారంటీ హామీలతోపాటు 420 హామీలు ఇచ్చారు. ఇవి కూడా ప్రజలను ఆకర్షించాయి. అయితే అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన నేతలు, ఇప్పుడు ఏడాది దాటినా మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మినహా మరే హామీలు అమలుకావడం లేదు. ఇందుకు కారణం కూడా ఉంది. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. దీంతో హామీల అమలుకు రేవంత్‌రెడ్డి సర్కార్ వెనకాముందు ఆలోచిస్తోంది. దీంతో విపక్షాలు ఎన్నికల హామీలపై నిలదీస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ సర్కార్ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది. నిధులు ఉంటే పథకాలు అమలు చేయవచ్చన్న ఆలోచనతో కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిభౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది. ఈ భూమి హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి గ్రామంలో సర్వే నంబర్ 25(ఖ) పరిధిలో ఉంది. ఇది సైబరాబాద్‌లోని ఒక ప్రధాన వాణిజ్య మరియు ఐటీ కేంద్రంలో భాగం. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సుస్థిర మాస్టర్ ప్లాన్ లేఅవుట్‌ను రూపొందించి, దశలవారీగా భూమిని విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది.భూముల వేలం ద్వారా సుమారు 30,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిధులను హామీలు నెరవేర్చడంతోపాటు కొత్త పథకాలు ప్రారంభించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమా కోసం ఉపయోగించనున్నారు. ఈ భూములు గతంలో ఎఓఉ భారత్‌కు సంబంధించినవిగా చెప్పబడుతున్నాయి. ప్రస్తుతం, ఈ ప్రాజెక్టు కోసం కన్సల్టెంట్‌లను ఎంపిక చేసేందుకు బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.



గచ్చిబౌలిహైదరాబాద్‌లోని ఒక కీలక ప్రాంతం, ఇక్కడ హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల ఈ భూమికి గణనీయమైన విలువ ఉంది. ఈ చర్యపై కొందరు ఆర్థిక వనరుల సమీకరణకు మంచి అవకాశంగా చూస్తుండగా, మరికొందరు భవిష్యత్ పరిశ్రమల కోసం భూమిని కాపాడాలని వాదిస్తున్నారు.గచ్చిబౌలి హైదరాబాద్‌లోని ఒక ప్రధాన ఐటీ మరియు వాణిజ్య కేంద్రంగా ఉండటం వల్ల భూమి ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా, గచ్చిబౌలిలో వాణిజ్య ప్రాంతాల్లో ఎకరం ధర 50 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు పలుకుతోంది. నివాస ప్రాంతాల్లో ఈ ధర కొంత తక్కువగా, అంటే ఎకరానికి రూ.30 కోట్ల నుండి రూ.60 కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది, వేలంలో ఈ ధర మార్కెట్ డిమాండ్ ఆధారంగా నిర్ణయించే అవకాశం ఉంది. ఈనెల 15 వరకు బిడ్డింగ్‌కు గడువు ఇస్తుంది. వేలం ద్వారా వచ్చిన ఆదాయంలో 0.003 శాతం టీజీఐఐసీకి వాటాగా ఇవ్వనుంది

# పారదర్శక భూ పాలనే భూ ఆక్రమణ నిషేధ బిల్లు-2024 లక్ష్యం

చిత్తూరు ( ఢిల్లీ) : పారదర్శక భూ పాలనే భూ ఆక్రమణ నిషేధ బిల్లు -2024 లక్ష్యమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. భూ హక్కు చట్ట విషయంలో గత వైసిపి సర్కార్ సృష్టించిన గందరగోళానికి, విప్లవాత్మక నిర్ణయంతో కూటమి ప్రభుత్వం తెరదించిందనీ పేర్కొన్నారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారాయన. ఆంధ్రప్ర దేశ్ భూ ఆక్రమణ నిషేధ చట్టం -2024.., అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర భూ నిర్వహణ వ్యవస్థను విచ్ఛిన్నం చేసి,..భూ దోపిడికి తెర తీసిన దరిమిలా... అప్పట్లో టీడీపి అధినేత చంద్రబాబు నాయుడు.., జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో చేసిన పోరాటాలు సత్ఫలితాలనిచ్చిన విషయాన్నిచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీలో గుర్తు చేసుకున్నారు. ఆ స్ఫూర్తితోనే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.., 2024 భూ ఆక్రమణ నిషేధ బిల్లు ద్వారా చారిత్రక తప్పిదాలను సరిదిద్దడం సాహసోపేత నిర్ణయమన్నారు. భూమిని నిజంగా కలిగి ఉన్న వారి చేతుల్లో ఉండేలా చట్టాన్ని అమలుపరచడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సఫలీకృతులయ్యారని, వారి కృషిని కొనియాడారు. భూ సేకరణ అనేది నిరంతర సామాజిక.., రాజకీయ సమస్యగా మారిన నేపథ్యంలో.. భూమి రికార్డులను డిజిటలైజేషన్ చేసి, ఖీఖీ కోడెడ్ పాస్ బుక్కులను జియోట్యాగింగ్ చేయడం వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పద్ధతులను అమలుపరచడం ద్వారా ..,భూ యాజమాన్యానికి తమ భూముల పై భరోసాతో పాటు మరింత భద్రత పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా 2024 భూ ఆక్రమణ నిషేధ చట్టాన్ని రూపొందించడం అభినందనీయని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ప్రతిపాదిత చట్టం 1982 నాటి పాత భూ ఆక్రమణ చట్టాన్ని భర్తీ చేయడం ద్వారా సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపిందని తెలిపారు. 2024 భూ ఆక్రమణ నిషేధ చట్టాన్ని ఉల్లంగించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోనేందుకు అవకాశం కల్పించిందన్నారు. భూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారికి 10 నుంచి 14 సంవత్సరాలపాటు జైలు శిక్షతో పాటు, ఆక్రమణ భూమి మార్కెట్ విలువకు సంబంధించిన జరిమానాలను విధించేందుకు కూడా నూతన భూ చట్టం వెసులుబాటు కల్పించిందని ఆయన వివరించారు. అంతేకాకుండా భూ వివాదాలను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయడానికి, సివిల్ క్రిమినల్ అధికార పరిధి కలిగిన ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని బిల్లులో పొందుపరచడం కూటమి ప్రభుత్వ సమర్థవంతమైన పాలనకు నిదర్శనం అన్నారు.



## దళారుల వ్యవస్థతో రైతులకు నష్టం..!

- పసుపుకు మద్దతు ధర కల్పించాలని రైతుల డిమాండ్
- ఎన్‌హెచ్‌పై రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాధర్నా

**వేద న్యూస్, మెట్‌పల్లి :**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రైతులు జాతీయ రహదారి పై బైఠాయించారు. అనంతరం రైతు నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు పంటకు కనీసం మద్దతు ధర రూ.15వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ఇంటర్వేషన్ స్కీంలో(ఎం ఐ ఎస్) కలపాలని రైతులు కోరారు. దళారీ వ్యవస్థను రద్దుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర చెల్లించి పసుపు కొనుగోలు చేయాలని కోరారు. దళారుల కారణంగానే పసుపు ధరలు పడిపోయాయని రైతులు ఆరోపించారు. సుమారు గంట సేపు జాతీయ రహదారిపై రైతులు ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ కిలోమీటర్ల మేర స్తంభించింది. మెట్‌పల్లి ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ రైతులు చేస్తున్న ధర్నా వద్దకు చేరుకొని ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## ధర్నాను జయప్రదం చేయండి



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ హైదరాబాదులోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఈ నెల 13వ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం పోరాడడంతో వాటిని విరమించుకుంది కానీ ఈ చట్టాలలోని రైతు వ్యతిరేక విధానాలను నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను గత నవంబర్ 24 వ తేదీన విడుదల చేసింది. ఈ ముసాయిదాలో దేశ కార్పొరేట్ బహుళ జాతి సంస్థల సామ్రాజ్యవాద దేశాలకు అనుకూలంగా విధానాలను రూపొందించింది.ఏకీకృత జాతీయ మార్కెట్ పేరుతో ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా నడిచే మార్కెట్లను ఎత్తివేసి స్వేచ్ఛ మార్కెట్ అంటూ బడా దోపిడిదారులైన అంబానీ ఆదానీలకు వ్యవసాయ రంగాన్ని అప్పగిస్తున్నదని ఆయన ఆరోపించారు. దేశ వ్యవసాయ రంగం ను రక్షించుకొనుటకు ఈనెల 13న హైదరాబాదులో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రైతాంగంను ఆయన కోరారు.



## మిర్యాలగూడ లయన్స్ క్లబ్ వారి ఔదార్యం

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)విజ్ఞప్తి మేరకు ఉద్యోగాల కోసం చదువుకుంటున్న యువకులు, విద్యార్థులు వేసవి కాలంలో దూరప్రాంతాల గ్రామాల నుంచి వచ్చి మధ్యాహ్న సమయంలో భోజనానికి ఇబ్బంది పడకూడదు అని.. వారి చదువుకు ఆటంకం కలగకుండా మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని కోరడంతో.. లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. లైబ్రెరీలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతుల మీదుగా బోజనాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ విజ్ఞప్తి మేరకు గ్రంథాలయంలో విద్యార్థులకు ఈ వేసవి కాలం పూర్తయ్యే వరకు మూడు నెలలు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. అందుకోసం దాతలు ఎవరైన ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు.

## 'పేట'కు దక్కని మంత్రి పదవి

**మొదటి పేజీ తరువాయి**

పేర్కొంటున్నారు. పాకాల అభయారణ్యం, నెక్కొండ రైల్వే స్టేషన్ నర్సంపేట నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. విద్యా, వ్యాపారం, స్థిరాస్థి రంగాల్లో మార్క్ కలిగి ఉన్న ఈ ప్రాంతంలో.. వ్యవసాయం, రైతులకు సంబంధించి సుమారు 60కి పై చిలుకు రైస్ మిల్లులు నర్సంపేట నియోజకవర్గకేంద్రంలో ఉండటం విశేషమనే చెప్పొచ్చు.

### 'నర్సంపేట'కు అమాత్యయోగం దక్కేనా?

ఏండ్లుగా నర్సంపేట శాసనసభస్థానం నుంచి నెగ్గినవారికి మంత్రి పదవి లభించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ప్రస్తుత శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి లభిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలుకుబడి కలిగిన నాయకుడిగా మాధవరెడ్డికి పేరుంది. 'మాధవన్న'గా పార్టీ అగ్రశ్రేణి జాతీయ నాయకులకూ మాధవరెడ్డి సుపరిచితుడు కాగా, ప్రస్తుత ప్రభుత్వంలో ఆయనకు మినిస్టర్ బెర్త్ కన్ఫర్మ్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇప్పటి వరకు వివిధ సమయాల్లో వివిధ పార్టీల తరఫున ఈ ప్రాంతం నుంచి నెగ్గి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారు కీలక పాత్ర పోషించినప్పటికీ.. సామాజికవర్గ సమీకరణాలరీత్యా, ఆయా సమయాల్లోని ప్రాధాన్యతల వల్ల మంత్రి పదవి దక్కలేదని రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. చూడాలి మరి.. ప్రస్తుతంలోనైనా లేదా భవిష్యత్తులోనైనా నర్సంపేట సెగ్మెంట్ ఎమ్మెల్యే మంత్రి అవుతారో లేదో..

# శ్రీ రామలింగేశ్వర జాతరకు పోదాం రారండి

- నేటి నుంచి జాతర ప్రారంభం
- కాకతీయ కాలం నుండి పేరొందిన జాతర
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తనివ్వం
- వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రాక
- జాతర ఏర్పాట్లు సర్వం సిద్ధం
- దేవాలయ ఛైర్మెన్ తాళ్ల వెంకటేశ్వర్లు



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

కోరిన కోరికలు తీర్చే కొంగుబంగరంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర రానే వచ్చింది. ఈ జాతర నాలుగు రోజుల పాటు జరగనుంది.వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారు.కాగా జాతర గణపతి పూజతో ప్రారంభం కానుంది. శ్రీ రామలింగేశ్వర జాతరకు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కలిగి మారుపేరుగా నిలిచింది. కబడ్డీ క్రీడలతో జాతర క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఈ జాతర క్రీడలకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. రెండవ రోజు గణపతి, ధ్వాజరోహణం, స్వామి అమ్మవారు పెళ్లి కుమారుని, పెళ్లి కుమార్తెను చేసి తెల్లవారితే శుక్రవారం శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరగనుంది. స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల మణిశర్మ,సతీష్ శర్మ, గ్రామ పురోహితులు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ శివ పార్వతుల కళ్యాణం కమనీయంగా.. రమణీయంగా జరగనుంది.ఈ కళ్యాణంలో వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. కళ్యాణంలో కొంతమంది దంపతులు దేవుని కృపలో పాల్గొని కోరికలు తిరాలని పాలుపంచుకుంటారు.మూడవ రోజు తెల్లవారితే శనివారం అగ్నిగుండాలు నిర్వహించడం కాకతీయ కాలం నుండి ఆనవాయితీగా వస్తుంది. శివ భక్తులు ఓం నమశ్శివాయ... ఓం నమశివాయ అనుకుంటూ అగ్నిగుండాల నుంచి వెళుతూ మొక్కులను తీర్చుకుంటారు.నందీశ్వరుని పల్లకిలో డిజె సౌండ్ లతో,డప్పు వాయిద్యాలతో గడప గడపకు నందీశ్వరుని దర్శనము భక్తులు అందుకుంటారు. నాలుగో రోజు గ్రామ ప్రజలందరూ బంధుమిత్రులతో కలిసి భద్రకాళి అమ్మవారులకు బోనాలను సమర్పిస్తారు. భద్రకాళి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కోరిన కోరికలు తీరాలని మొక్కులు చెల్లించుకుంటారు. అంతేకాదు రాత్రి జబర్దస్త్, రికార్డింగ్ డాన్స్, ప్రభ లను భక్తులను అలరింపజేసి పలువురిని ఆకట్టుకుంటాయి. జాతర క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను, నగదును అందజేస్తారు. ఈ సందర్భంగా వేద న్యూస్ ప్రతినిధితో మంగళవారం ఉదయం చైర్మెన్ తాళ్ల వెంకటేశ్వర్లు ముఖాముఖితో మాట్లాడారు. జాతర రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతరకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రానున్నట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి 5 నిమిషాలకు భీమారం వయా మిర్యాలగూడ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహాయ సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# రిలే నిరసన దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షను ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకిళ్ల రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రిలే నిరసన దీక్షను చేపట్టినట్లు తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఆగస్టు 1, 2024 నాడు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని ఆ తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను చేపట్టి దానిని అమలు చేస్తామని, అమలు చేసి వర్గీకరణ చేసిన తొలి ముఖ్య మంత్రిగా చరిత్రలో నిలిచిపోతామని, ఒకవేళ ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగాలలో న్యాయం చేస్తామని అన్నారని, ఆ విధంగానే చెప్పిన మాటను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిగా జరిగి, చట్టబద్ధత కల్పించి దానిని అమలు చేసే వరకు ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నియామకాలన్నింటిని నిలిపివేయాలన్నారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఇలాగే కాలయాపన చేస్తూ మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా అంకిళ్ల రాజు హెచ్చరించారు. ఈ రిలే నిరసన దీక్ష కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఇసంపల్లి రాజ్ కుమార్ మాదిగ, వి హెచ్ పి ఎస్ (వికలాంగుల హక్కుల పోరాట సమితి )మండల నాయకులు శనిగరపు జనార్ధన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇసంపల్లి ఐలయ్య మాదిగ, అల్లకొండ శంకర్ మాదిగ, కుమార్ మాదిగ, వీరేశం మాదిగ, అంకిళ్ల రాజమల్లు మాదిగ, నరేష్ మాదిగ, వక్కల రమేష్ మాదిగ, స్వామి మాదిగ, రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు వసూలు చేస్తున్న ముఠా అరెస్ట్

**వేద న్యూస్, మెట్‌పల్లి :**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి,ఇబ్రహింపట్నం మండలాల పరిసర ప్రాంతాలలో గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా, భూమి సెటిల్‌మెంట్ దందాలు చేస్తూ, వారి అక్రమాలపై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీ ముఠా మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహింపట్నం ఎస్సై, ఏ. అనిల్ లు తెలిపిన వివరాల ప్రకారం నలుగురు నిందితులు ఒక ముఠాగా ఏర్పడి గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా చేస్తూ, సెటిల్‌మెంట్ దందాలు చేస్తూ, అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు. ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించేవారు. ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకుని ఖర్చు చేసుకునేవారని అన్నారు.ముఖ్యంగా ఇందులో బత్తుల భరత్ అనే వ్యక్తి గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతని పై మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తో పాటు ఇతర కేసుల లో నిందితుడిగా ఉన్నాడు. ఫిబ్రవరి 12న రెంజర్ల అజయ్ అనే నిందుతుడు రాజేశ్వర్‌రావుపేట్‌లో అక్రమ మొరం రవాణా చేస్తుండగా, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్,వర్క్ ఇన్‌స్పెక్టర్ లస్మయ్యలు అడ్డుకున్నారు. వెంటనే అజయ్ ఈ విషయాన్ని ఎన్నం రమేష్‌కు ఫోన్ ద్వారా తెలియజేయగా, రమేష్ అక్కడికి వచ్చి డీఈఈ అరుణోదయ్ కుమార్‌ను దూషించాడని వారి అక్రమ రవాణాను అడ్డుకుంటే డీఈఈ అరుణోదయ్ కుమార్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని రమేష్ బెదిరించడంతో డీఈఈ అరుణోదయ్ కుమార్ భయపడి అక్కడి నుంచి పారిపోయారు. ఆ తర్వాత బత్తుల భరత్ డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని, చంపుతామని బెదిరించి, కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 15 న జెట్టి లక్ష్మణ్ కూడా డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, వెంకట్రావుపేట్ గుట్ట వద్దకు వచ్చి మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాలని, లేకపోతే చంపుతామని బెదిరించాడు.దీంతో భయపడిన డీఈఈ అరుణోదయ్ కుమార్ బత్తుల భరత్‌కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్షా పది వేలు పంపించారు. నలుబై వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్‌కు ఇచ్చారు. ఆ తర్వాత కూడా తరుచు వారు డీఈఈ అరుణోదయ్ కుమార్ కు ఫోన్ చేసి మిగతా లక్ష యాబైవేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకి పాల్పడగా, వారి వేదింపులు తట్టుకోలేక డీఈఈ అరుణోదయ్ కుమార్ మార్చ్ 06 వ తేదీన ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ అనిల్ కుమార్ కు పిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మార్చి 10 రాత్రి ముగ్గురు నిందితులయిన, అజయ్, భరత్, లక్ష్మణ్‌లు గండి హనుమాన్ దేవాలయం సమీపంలో మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహింపట్నం ఎస్సై అనిల్ కుమార్ పట్టుకొని వారి వద్ద నుండి రెండు ఫోన్‌లు,ఎనుబై వేల రూపాయల నగదు స్వాధీనపరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో పరిచినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నం రమేష్‌ను అతి త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక, మొరం రవాణా, భూముల సెటిల్‌మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్టు తెలిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోని అట్టి నేరస్తులపై పి.డి. ఆక్ట్ విధించబడునని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెస్పి జాతీయ నేత వేల్పుల సూరన్న కాపు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అదే రోజు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మరియు ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో ఎస్సీల వర్గీకరణ అమలు అయ్యేలాగున అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి మాట్లాడారన్నారు. ఇప్పుడు మాట మార్చి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లకు వర్గీకరణ అమలు చెయ్యం అంటే ఆయన చరిత్ర హీనుడిగా మాట నిలబెట్టుకోలేని చేతగాని ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేశాడని మాదిగల గొంతు కోశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకొని మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎస్సీల వర్గీకరణకు రేపు జరగబోయే అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధత కల్పించి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు సంపూర్ణమైన న్యాయం చేయాలని లేని పక్షంలో మాదిగ జాతి నుండి కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తీవ్ర వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేసిన 30 ఏళ్ల పోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటి ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయకుండా మళ్లీ ఎన్నడో ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేసిన ఫలితం ఉండదని మళ్లీ మాదిగలు ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చే సంవత్సరం వరకు నష్టపోతారని దీనికి రేవంత్ రెడ్డి కారణమన్నారు. ఇంత అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకిగా చరిత్రను నిలిచిపోతాడని హెచ్చరించారు. మాదిగలు మేల్కొని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడానికి రేపటినుండే సిద్ధంగా ఉండాలని మాదిగలకు విజ్ఞప్తి చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073